## అప్పాయిపల్లి రామస్వామి పునఃప్రతిష్ఠాపన మహోత్సవం

**కొడంగల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఉడిమేశ్వరం గ్రామ సమీపంలో వెలసిన అప్పాయిపల్లి రామస్వామి పునః ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు బుధవారం నుంచి మూడురోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఉడిమేశ్వరం, అప్పాయిపల్లి రామస్వామి అనుబంధగ్రామాల ప్రజలు తెలిపారు. అప్పాయిపల్లి రామస్వామి పునఃప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా శ్రీగణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నంది నాగదేవత, పార్వతీసమేత శివలింగ శిఖర, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బుధవారం గణపతి, గౌరీపూజ, గోపూజ, అఖండ దీపారాధన, అగ్రోదకం, అగ్నిప్రతిష్ఠ, లక్ష్మీ గణపతి పూజలతోపాటు ఈనెల 24న నవగ్రహ పూజ, మంటపారాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నటు్ల తెలిపారు. అలాగే శుక్రవారం యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ తదితరపూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రత్యేక పూజలకు మడపతి వినయ్‌కుమార్ స్వామి, మఠం మహేష్‌స్వామి, మడపతి మణికంఠ వైదికరత్న తదితర స్వాములు హాజరుకానున్నట్లు తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## వంతెన రోడ్డుపై కరెంట్ స్తంభాలను తొలగించాలి

**-స్పందించిన అధికారులు కొత్త స్తంభాల ఏర్పాటు**

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ పట్టణంలో నిర్మిస్తున్న రైల్వే వంతెనరోడ్డుపై అడ్డంగా ఉన్న కరెంట్‌స్తంభాలను తొలగించి పక్కకువేసేందుకు చర్యలుతీసుకోవాలని జెఏసినాయకులు మంగళవారం విద్యుత్ ఏడిఈ విజయ్ కుమార్‌రెడ్డి, ఏఈ యశ్వంత్‌కుమార్‌ని కోరారు. జెఏసి కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పలు పురునాయకులు అధికారులనుకలిసి స్తంభాలసమస్యలను తెలియజేశారు. వంతెననిర్మాణం జరుగుతున్న రోడ్డుకు ఇరువైపులా పలుచోట్ల విద్యుత్‌స్తంభాలు రోడ్డుమధ్యలో ఉండటంతో ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లు వెళ్లలేని పరిస్థితి నెలకొందని వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్డుమధ్యలో ఉన్న స్తంభాలనుతొలగించి పక్కకువేసేందుకు చర్యలుతీసుకోవాలని వారు విజ్ఞప్తిచేశారు. ఈమేరకు సాయంత్రం ఏడిఈ, ఏఈ ఆదేశాల మేరకు విద్యుత్ సిబ్బంది జెఏసి, క్రేన్‌సహాయంతో రోడ్డు మధ్యలో ఉన స్నతంభాలనుతొలగించి రోడ్డుపక్కన కొత్త సిమెంట్‌స్తంభాలను ఏర్పాటుచేయించారు.

## కలెక్టరేట్ వద్ద రాంపల్లిదాయర రైతుల ఆందోళన

**-మాభూముల హద్దుబందుకు తహసీల్దార్ అడ్డుపడుతున్నారంటూ రైతులనిరసనలు**



కలెక్టరేట్ వద్ద మా భూముల హద్దుల బందులో రైతులు ఆందోళన చేసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద రాంపల్లిదాయర రైతులు తమ భూముల హద్దు బందుకు కీసర తహసీల్దార్ అడ్డుపడుతున్నారంటూ నిరసనలు తెలుపుతూ ఆందోళన వ్యక్తంచేశారు. మాకు న్యాయం చేయాలంటూ కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కీసర మండలంలోని రాంపల్లిదాయర రైతులు పలువురు విచ్చేసి మా భూముల హద్దు బందుకు తహసీల్దార్ అడ్డుపడుతున్నారంటూ రికార్డుపత్రాలతో విచ్చేసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తూ ఇన్‌వార్డులో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయంలో న్యాయం చేయాలంటూ కలెక్టర్‌ను కోరారు. మేడ్చల్‌జిల్లా కీసరమండలం నాగారంమున్సిపాల్టీ పరిధిలోని రాంపల్లి దాయరకు చెందిన రైతులు కలెక్టరేట్ వద్ద నిరసనల తెలిపి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగ పలువురు బాధితరైతులు మాట్లాడుతూ ఈభూముల విషయంలో కలెక్టర్ వెంటనే స్పందించి విచారణ జరిపించి మాకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. మా పట్టా భూమిని సర్వే చేయించుకుని హద్దులు ఏర్పాటుచేసి చూపించుకుంటే కీసరమండల తహసీల్దార్ వాటిని తొలగింపజేశారని వారు ఆరోపించారు. రాంపల్లిదాయరలోని సర్వేనెంబర్ 617లో మా పదిమంది రైతులకు 13.02ఎకరాల భూమి ఉందన్నారు. ఆభూమి పక్కనే 618సర్వేనెంబరు ప్రభుత్వ భూమి ఉందని చెబుతూ ఆభూములను సర్వేచేసి రెండింటి మధ్యన హద్దురాళ్లు ఫిక్స్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సర్వే అధికారులు వచ్చిభూమిని సర్వేచేసి హద్దురాళ్లను ఏర్పాటు చేశారని, అయితే కీసరతహసీల్దార్ ఇందులో జోక్యంచేసుకుని హద్దురాళ్లను కూల్చివేయించారని రైతులు ఆరోపించారు. దీనిపై తహసీల్దార్‌ను ప్రశ్నించగా పక్కవారు ఫిర్యాదుచేయటం మూలంగానే హద్దురాళ్లను తీసివేశామని చెబుతున్నారని, మా భూములపై ఆశించే తమ భూములపై హద్దుబందు చేయటంలేదని వారు ఆందోళన వ్యక్తంచేశారు. కలెక్టరేట్‌వద్ద విలేకరులకు వివరించిన వారిలో రైతులు కె.సుదాకర్‌రెడ్డి, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, జి.వెంకట్‌రెడ్డి, ఆర్‌రాజిరెడ్డి, కె.శ్రీనివాస్ రెడ్డి, కె.బాల్‌రెడ్డి, ఆర్.సంజీవరెడ్డి, రమేశ్, చంద్రశేఖర్‌లు ఉన్నారు. కీసర తహసీల్దార్‌ను వివరణ కోరగా ఎదుటిపక్షం రైతులనుంచి ఫిర్యాదురావటంవల్లనే హద్దురాళ్లను ఫిక్స్‌చేయటం నిలిపివేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

## లబ్ధిదారులకు సక్రమంగా పోషకాహారం అందించాలి

**-మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్త**



పోషణ పక్వాడా కార్యక్రమంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్త

**మేడ్చల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు పోషకాహారం సక్రమంగా అందించాలని మేడ్చల్ అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్త అన్నారు. మేడ్చల్‌లో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన అడిషనల్‌కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీకేంద్రాలద్వారా లబ్ధిపొందుతున్న అర్హులందరూ ప్రతి రోజు పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో నీటి వసతి, కరెంట్, లైట్లు, ఫ్యాన్‌లు వంటిసౌకర్యాలు కల్పిస్తామనిచెప్పారు. కార్యక్రమంలో జడ్పిసిఈఓ కాంతమ్మ, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, ఎంఈఓ రంగాచారీ, సిడిపివో శారద, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం నివారించాలి

**-మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో డిఆర్‌ఓకు వినతిపత్రం**



డిఆర్‌ఓ హరిప్రియకు వినతిపత్రం అందజేసిన దళితహక్కుల పోరాటసమితి జిల్లాకార్యదర్శి సహదేవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
రాజీవ్ యువవికాసం పథకంలో లబ్దిదారుల ఎంపికలో రాజకీయ జోక్యంను నివారించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా దళిత హక్కుల పోరాట సమితి నాయకులు పలువురు డిఆర్‌ఓ హరిప్రియను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర దళితహక్కుల పోరాటసమితి పిలుపుమేరకు మేడ్చల్‌జిల్లా కమిటీకార్యదర్శి కె.సహదేవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పాల్గొని జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవటంతో డిఆర్‌ఓ హరిప్రియను కలిసి వినతిపత్రంను అందజేశామని అన్నారు. రాజీవ్ యువవికాసం పథకంలో రాజకీయజోక్యం నివారించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్‌లో నిధులు గుర్తించి దరఖాస్తుచేసుకున్నవారి డేటా ఎంటర్ చేయాలన్నారు. ఎస్సీ ఇండ్ల స్కీమ్‌లోనూ 2018నుంచి 2022వరకు ఉన్న వాటిని విడుదల చేయాలన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా మౌలిక సదుపాయాలు కల్గించాలన్నారు. ప్రభుత్వం విద్యారంగంలోనూ మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. మిగులుభూములు దళితులకు పంచాలని, ఇళ్లులేనివారికి ఇళ్లస్థలాలు, ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా దళితహక్కుల పోరాటసమితి కార్యదర్శి కె. సహదేవ్, జిల్లా సహాయకార్యదర్శి చిలిముల మల్లేశం, సీనియర్ నాయకులు బి.నరేందర్, కె.శంకర్ పలువురు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం..

**-తాళ్లగూడలో పోషణ్ అభియాన్**

**నందిగామ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
పోషకవిలువలతో కూడిన పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందగలుగుతామని అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ ్రబాయి అన్నారు. మంగళవారం నందిగామ మండలం తాళ్లగూడ అంగన్వాడి కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడేపుట్టిన పసిపాపలకు తల్లిపాలు శ్రేష్ఠం అన్నారు. ఈసందర్భంగా బాలింత లకు, గర్భిణీమహిళలకు పోషకవిలువలు, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. అంతకు ముందు పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్‌గౌడ్, అంగన్వాడీ టీచర్ చైతన్య, ఆశా వర్కర్ శిరీష, గర్భిణీ స్త్రీలు బాలింతలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమృద్ధిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలి

**-శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న అంసెట్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
జిల్లాలో నీటి కొరత లేకుండా, సమృద్ధిగా నీటి సరఫరాజరిగేలా చర్యలు తీసుకోవాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్‌రెడ్డి, బి.మనోహర్‌రెడ్డి, కాలే యాదయ్యలు పాల్గొని వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజల అవసరాలకు తగ్గట్టుగా నీటి సరఫరా చేపట్టాలన్నారు. నీటికొరతను అధిగమించేందుకు గాను ప్రభుత్వం అధిక నిధులు కేటాయించడం జరుగుతుందని స్పీకర్ తెలిపారు. నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా అవసరమైన బోర్ల మరమ్మతు పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా అందించే ఓహెచ్‌ఆర్ నీటిట్యాంకులు శుభ్రంచేస్తూ నాణ్యమైన నీటిని సరఫరాచేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు కష్టపడి ప్రత్యేక కార్యాచరణతో పనిచేసి ప్రజలకు సేవలందించాలని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్‌ల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న రైతులను ఇబ్బందికి గురిచేయకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలుతీసుకోవాలని అధికారులు స్పీకర్ ఆదేశించారు. అర్హులైన ప్రతి పేదవారికి గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలు వర్తించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ద్వారా వచ్చిన జాబితాను పరిగణనలో తీసుకొని ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారుల దృష్టికి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని స్పీకర్ అధికారులకు సూచించారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాజీవ యువ వికాస్ పథకంకింద యువతకు ఉపాధికలిగేలా అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని స్పీకర్ సూచించారు. సన్నబియ్యం పండించేందుకు రైతులను ప్రోత్సహించాలని స్పీకర్ తెలిపారు. సన్నబియ్యం కొనుగోలుకు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల సౌకర్యార్థం నూతన చౌకధర దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అకాలవర్షాలవల్ల పంటనష్టం జరిగిన రైతులకు నష్ట పరిహారాన్ని అందించాలని స్పీకర్ తెలిపారు. పంటలువేసే సమయం ఆసన్నమైనందున రైతులకు ఎరువులు, విత్తనాలు గోదాముల్లో అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఇప్పటికే మంజూరైన రహదారుల నిర్మాణాల పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పీకర్ సూచించారు. సమీక్షాసమావేశంలో సంక్షేమవసతిగృహాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలు, పెయింటింగ్ వేసిన దృశ్యాలు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌ద్వారా డీఎస్సీ డబ్ల్యూఓ మల్లేశం వివరించారు. తదనంతరం సంక్షేమ వసతిగృహాలకు స్పీకర్ చేతుల మీదుగా వంట సామగ్రిని అందజేశారు. ఈ సమీక్షాసమావేశంలో జిల్లా అదనపుకలెక్టర్‌లు లింగ్యానాయక్, సుధీర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై ఎలాంటి అపోహలు వద్దు

**-సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తేవాలి: మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్**




భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్ గౌతమ్ పాల్గొన్న అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి తదితరుల దృశ్యం

**శామీర్‌పేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
భూభారతి చట్టంపై ఎలాంటి అపోహలు వద్దని, ఏమైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకరావాలని మేడ్చల్‌జిల్లా కలెక్టర్ గౌతమ్ స్పష్టంచేశారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంటలో మొగుళ్ల వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు జరిగింది. ఈసదస్సులో భూభారతిపై పలువురు రైతులు, నాయకులు అడిగిన వాటికి కలెక్టర్ వివరంగా సమాధానమిచ్చారు. పట్టాలు, లావాణి పట్టాలపైకూడా వివరించారు. భూసమస్యలుంటే రెవెన్యూ అధికారులను కలిసి వాటిని నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ రైతులు ప్రైవేట్ సర్వేయర్లను నియమించవద్దని, భూమి కొనుగోలు అమ్మకాలపుడు రిజిస్ట్రేషన్ సమయంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లతో భౌతికసరిహద్దుతో చేయించిన ల్యాండ్ మ్యాపులను ప్రభుత్వ సర్వేయర్లు మళ్లీ వాలిడేట్ చేసిన తరువాతే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో ల్యాండ్ మ్యాపులు వస్తాయని, దీనివల్ల ఎవరికీ నష్టం జరగదని, పకడ్బందీగా మీ భూసరిహద్దులు ఉంటాయన్నారు. అదికూడా రైతు ఒప్పుకుంటేనే భూసర్వే చేస్తామన్నారు. ధరణివల్ల పిఒబి సమస్యలు చాలా ఉన్నాయని, భూభారతి చట్టంలో పిఒబి రద్దుచేసే అధికారం కల్పించటం జరిగిందన్నారు. భూభారతి చట్టం ప్రతియేటా డిసెంబరు31న ఆసంవత్సరంలో జరిగిన మార్పులుచేర్పులను ఆన్‌లైన్‌లో ప్రింట్‌తీసి ప్రతిగ్రామపంచాయతీ నోటీస్‌బోర్డులో ప్రదర్శిస్తారని, మీభూముల రికార్డులవివరాలు తెలుస్తాయని కలెక్టర్‌వివరించారు. భూవివాదాలు, తగాదాలు ఉంటే వాటిని తహసీల్దార్ల దృష్టికి తీసుకవెళతారని కలెక్టర్ స్పష్టంచేశారు. జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్ రెడ్డిమాట్లాడుతూ ప్రభుత్వం అనేక కొత్తఅంశాలను పొందుపరుస్తూ నూతన ఆర్‌ఓఆర్ చట్టాన్ని తెచ్చిందని తెలిపారు. వారితోపాటు మేడ్చల్ ఏఎంసి చైర్మన్ బి.నర్సింలు యాదవ్, జిల్లాగ్రంథాలయసంస్థచైర్మన్ బి.శ్రీనివాస్ రెడ్డి, శామీర్‌పేటమండల తహసీల్దార్ యాదగిరి రెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు, ప్రజలతోపాటు అధికారపార్టీకిచెందిన టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, జి.వేణుగోపాల్ రెడ్డి, ఆర్టీఏమెంబర్ బి. జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

**మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ**



ఎంపి డికె అరుణకు సమస్యలువివరిస్తున్న బిజెపినాయకులు

**షాద్‌నగర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని పలు గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణను కలుసుకున్నారు. మండలంలో నెలకొన్న అనేక సమస్యలను ఎంపి డికె అరుణకు వివరించారు. ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపి భరోసా ఇచ్చినట్లు బిజెపి నాయకులు పేర్కొన్నారు. పలువురు పాడిరైతులు డికె అరుణకు సమస్యను వివరిస్తూ విజయ పాల డెయిరీ రేట్లు రోజురోజుకు తగ్గిస్తున్నారని, ఎండలకు ఒకవైపు పశువులకు మేత లేక రైతులు ఇబ్బంది పడుతుంటే పాల రేట్లు తగ్గించి రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసంచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రొల్లు రాధిక, రొల్లు రఘురాంగౌడ్, మోటె శ్రీనివాస, సిలివేరు లింగయ్య, మధుసూదన్‌గౌడ్, పల్లె అశోక్, ఉదయ్‌గౌడ్, ముల్తుంకార్ శివాజీ, సట్లపల్లి మహేష్, మల్లేష్, బండ వెంకటేష్, రొల్లు రమేష్, శంకర్‌రెడ్డి, నాగేశ్వర్, దిద్దెల పోచాలు, గోపాల్, నర్సింగ్, అమర్‌నాథ్‌రెడ్డి, వజ్రలింగం, మురళీ, శేఖర్, బాలస్వామి, సరిత, నరేష్, నాగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఇంద్రారెడ్డి ఆశయసాధనకు కృషి

**-చేవెళ్ల గడ్డకు దూరమై 25 ఏళ్లైన మరువలేదు చేవెళ్ల జనం: మాజీ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి**



నివాళులర్పిస్తున్న మాజీమంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య



నివాళులర్పిస్తున్న సబితారెడ్డి, తనయులు కార్తీక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
స్వర్గీయ ఇంద్రారెడ్డి ఆశయసాధనకు కృషిచేయాలని, ప్రత్యేక తెలంగాణరాష్ట్ర సాధనకోసం చివరిశ్వాసవరకు పోరాడిన మహానాయకుడు స్వర్గీయ ఇంద్రారెడ్డి అని, చివరివరకు ప్రజల సంక్షేమంకోసం పోరాడిన మహానాయకుడని రాష్ట్ర విద్యాశాఖ మాజీమంత్రి పట్లోళ్ల సబితారెడ్డి అన్నారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా మంగవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కౌకుంట్లలోని ఆయన సమాధి వద్ద పుత్రులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిలతోకలసి పూలలతో ఘననివాళులర్పించారు. చేవెళ్లప్రజలకోసం నిరంతరం ఉద్యమంచేసిన వీరుడు స్వర్గీయ ఇంద్రారెడ్డిని ప్రజలు మరువలేరు. ఆయన మరణించి 25 ఏళ్ళు పూర్తిచేసుకున్నా ఇంద్రన్నను మరిచిపోలేక తండోపతండాలుగా చేవెళ్ల నియోజకవర్గంలోని ఆయన అభిమానులు సమాధివద్దకు వచ్చి ఘననివాళులర్పించారు. చేవెళ్లగడ్డ నిన్ను మరువలేకపోతుందంటూ జనం ఇంద్రన్న అమర్‌హై అంటూ నినాదాలుచేశారు. ఈసందర్భంగా రాష్ట్రవిద్యాశాఖ మాజీ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి మాట్లాడుతూ పేదప్రజల సమస్యలు పరిష్కరించడంతోపాటు ప్రజల్లో చెరగనిముద్ర వేసుకున్నారన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రాంతం అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదని, ఆయన ఆశయసాధనకు తమకుంటుంబం నిరంతరం పాటుపడుతుందని అన్నారు. ఇంద్రన్న అడుగుజాడల్లోనడుస్తూ ఆయనచూపిన మార్గంలోనే నడుస్తూ ప్రజలకు మరింతదగ్గరగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఇంద్రన్న వారసులు కార్తీక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ క్రిష్ణారెడ్డి, మండల పరిషత్ మాజీవైస్‌ఎంపిపి శివప్రసాద్, మండలపార్టీఅధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షుడు బక్కారెడ్డి రవీందర్‌రెడ్డి, సీనియర్‌నాయకులు మంగళి బాల్‌రాజు, మర్పల్లి క్రిష్ణారెడ్డి, గుడిపల్లి రవీకాంత్‌రెడ్డి, మాదవరెడ్డి, నత్తి క్రిష్ణారెడ్డి, బల్వంత్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, మంగళి యాదగిరి, దండు సత్యానారాయణ, గుడిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాదవ్‌గౌడ్, చాకలి వెంకటేష్, మాణిక్యరెడ్డి, వనం మహేందర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, మల్లేష్, మాజీ ఎంపిటిసి కావలి రవీందర్, మాజీ సర్పంచులు వెంకటేశంగుప్తా, జాంగీర్, శ్రీనివాస్, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కారు, ద్విచక్రవాహనం ఢీ

**-కెఎల్‌యూ యూనివర్సిటీ విద్యార్థి మృతి**

**మొయినాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మహేంద్ర ఎక్స్‌యువి కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన సంఘటనలో కెఎల్ యూనివర్సిటీ విద్యార్థి మృతి చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడి తండ్రి చిన్న వీరారెడ్డి, (48) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, వృత్తి వ్యవసాయం, తేదీ 22, మంగళవారం 2025న వీరారెడ్డి కుమారుడు, ఆర్.వినయ్(19) చిల్కూర్ రెవెన్యూలో ఉన్న కెఎల్ యూనివర్సిటీలో బిటెక్ 2వసంవత్సరం చదువుకుంటున్నాడు. మంగళవారం ఉదయం 2:30గంటల సమయంలో ఫిర్యాదుదారుడు కుమారుడు, తన స్నేహితులు సన్‌సిటీ నుండి గండిపేటకు తమ బైక్ బిఆర్.టిఎస్05ఈకె3811పై వెళ్తుండగా మెలోహాపాఠశాలవద్ద అదే సమయంలో గంటిపేటనుండి వెళ్తున్న మహేంద్రా ఎక్స్‌యువి500 కారునెంబర్ ఎపి28డిపి 6676 వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టిందని, వినయ్ ఎడమ చేతికి, తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. దీనికారణంగా అతను అక్కడికక్కడే మృతి చెందాడని అన్నారు. మృతుడిస్నేహితులు వైష్ణవ్, అభిగ్నవ్, చరిత్, కార్తీక్‌లకు గాయాలు అయినాయి. ఆకారుడ్రైవర్‌ని విచారించగా మణికొండ అని చెప్పాడు. ఈవిషయంలో పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అనుమతులు లేకుండా అక్రమ దందా !

**-లావణి పట్టా భూములలో ఎర్రరాయి తవ్వకాలు !**
**-అధికారుల కనుసన్నలలోనే అక్రమరవాణా !!**

**పెద్దేముల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
కంచె చేను మేసేవిధంగా అక్రమాలను అరికట్టాల్సిన సంబంధిత అధికారులే అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బ్రతుకు తెరువుకోసం నిరుపేదలకు ప్రభుత్వం భూమి అప్పగిస్తే ఆభూములలో అక్రమ దందాకు తెరలేపుతున్నారు. సంవత్సరాలనుంచి అక్రమ వ్యాపారం నడుస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడంలేదు. ఇదంతా చూస్తే సంబంధిత అధికారుల కనుసన్నలలోనే అక్రమదందా సాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. పెద్దేముల్ మండలం పాషపూర్‌గ్రామ శివారులోని సర్వేనెంబర్ 41, 42లో ప్రభుత్వభూమి ఉంది. ఆభూములలో వ్యవసాయం చేసుకోకుండా జెసిబి, ఇటాచీల సహాయంతో అక్రమంగా ఎర్రరాయి తవ్వకాలను చేపడుతున్నారు. ప్రతినిత్యం పదులసంఖ్యలో వాహనాలలో ఎర్రరాయిని తరలిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. అంతేగాకుండా నెంబర్‌ప్లేట్‌లేని వాహనాలలో ఎర్రరాయిని దర్జాగా తరలిస్తున్నా పట్టించుకునే నాథుడేలేరని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తెలంగాణ సరిహద్దులలోనే కాకుండా కర్ణాటక రాష్ట్ర సరిహద్దు గ్రామాలకు ఎర్రరాయిని తరలిస్తున్నారు. సంబంధిత అధికారులకు చేతులుతడిపి తాము వ్యాపారంచేసుకుంటున్నామని అక్రమార్కులు బాహాటంగానే చెబుతున్నారని పలువురుచెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు లేకుండా కొనసాగుతున్న అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.



నంబర్‌ప్లేట్ లేని ట్రాక్టర్‌లో రాయి తరలిస్తున్న దృశ్యం



ఆలయ అభివృద్ధికి విరాళం అందజేస్తున్న అజీజ్‌పాషా

## హిందూ దేవాలయానికి ముస్లిం యువకుడు విరాళం

**మర్కుక్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** భూనీల సమేత వరదరాజస్వామి దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా నేను సైతం అంటూ ఓ ముస్లిం యువకుడు ముందుకు వచ్చి విరాళాన్ని అందించాడు. మండల పరిధిలోని వరదరాజస్వామి దేవాలయాన్ని దాతల సహాయంతో పునర్నిర్మాణం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి గ్రామానికి చెందిన అన్ని కులాల వారు విరాళాలు అందిస్తున్నారని తెలుసుకున్న ముస్లిం యువకుడు అజీజ్ పాషా రూ.11,111 విరాళం అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నాడు. విరాళాన్ని మంగళవారం అర్చకులకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేసి అజీజ్‌పాషాను అభినందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్, తుమ్మ కృష్ణ, అంతని నర్సింలు, శ్రీశైలం, బిక్షపతి, నరేష్‌రెడ్డి, నర్సింలు, అర్చకులు వేణుగోపాల్‌చారి, పురుషోత్తం చారి పాల్గొన్నారు.

## రైస్‌మిల్లులో పనిచేసిన బిఆర్ఎస్ నాయకులు



రైస్‌మిల్లులో కూలీ పనిచేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

**చిన్నకోడూర్, ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** ఈనెల 27 వరంగల్ జిల్లా (ఎల్కతుర్తి)లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవాల సభకు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, మాజీ ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా సోమవారం సభ ఖర్చులనిమిత్తం రైస్‌మిల్లులో నాయకులు కూలీ పనులకెళ్లారు. దీంతో శ్రీనివాస ఇండస్ట్రీస్ యజమాని వారికి రూ.10 వేలు, సివిల్ కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి రూ.10వేలు విరాళాలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వాత మాట తప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ది చెబుతారన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి పాపయ్య, పిఏసిఎస్ చైర్మన్ కనకరాజు, మాజీ సర్పంచ్ ఫ్లోరమ్ అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, నాయకులు కొండం రవీందర్‌రెడ్డి, కాల్వ ఎల్లయ్య, మెడికాయల వెంకటేశం, అబ్బిరెడ్డి, సుంచు రమేష్, మిట్టపల్లి గణేష్, గొల్లపల్లి రాజశేఖర్‌రెడ్డి, చెట్టుపల్లి భానుచందర్, మన్నె ఆనంద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వాహిద్ ఖాన్

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు వాహిద్‌ఖాన్ అన్నారు. సోమవారం పట్టణంలోని 28 వార్డులోని ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో సాధించిన విజయాలను వారికి తెలియజేశారు. కార్యక్రమంలో డ్వాక్రా సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన అధికారులు



మామిడితోటలో రాలిన కాయలను పరిశీలిస్తున్న అధికారులు

**ధూళిమిట్ట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** మండలంలో సోమవారం సాయంత్రం కురిసిన ఆకాల వర్షానికి పంటలు పూర్తి ధ్వంసం అయ్యాయి. దీంతో మంగళవారం ఎమ్మార్వో మధుసూదన్, ఏవో అఫ్రోజ్, ఏఈవో రాధికతో పాటు మాజీ జెడ్పీటీసీ గిరికొండల్‌రెడ్డి మండలంలో పర్యటించి నష్టపోయిన అన్ని రకాల పంటలను పరిశీలించారు.పంటలు నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదికను అందిస్తామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా గిరికొండల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ విషయాన్ని జనగామ డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి నష్టపోయిన రైతులందరికి నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని హామి ఇచ్చారు.జనగామ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్,పలువురు రైతులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎంఇవో

**కొండపాక, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మకమైన విద్య అందుతుందని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తిప్పారం ప్రాథమిక పాఠశాలను అయన సందర్శించారు. అ పాఠశాల హెచ్ఎం చిల రవి అధ్వర్యంలో రూపొందించిన ముందస్తు బడిబాట కరప్రతం, పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే శిక్షణ పొందిన ఉపాధ్యాయున్నారని ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నయన్నారు. వినూత్న కార్యక్రమాలతోపాటు, ఎఐ అధారిత డిజిటల్ బోధన, చదువులో వెనుకబడిన విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థుల చదువులో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు మోజుతో వేలాది రూపాయల ఫీజుల రుపంలో వృధా చేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చదివించాలని సూచించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ కుమార్, రవీందర్, రామకృష్ణారెడ్డి, మాధురి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ముందస్తు బడిబాట పోస్టర్‌ను అవిష్కరిస్తున్న ఎంఈఓ సత్తయ్య

# గజ్వేల్ నియోజకవర్గ సమస్యలను కెసిఆర్ పట్టించుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్

**గజ్వేల్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** మాజీ సిఎం చంద్రశేఖర్‌రావును గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు నమ్మి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలు పట్టించుకోకుండా అధికార దాహం కోసం తండ్రీ కొడుకులు పాకులాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ విమర్శించారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజల సమస్యలు పట్టించుకోకుండా మాజీ సిఎం కెసిఆర్ ఫాంహౌజ్‌కు పరిమితం అయ్యారని ఎద్దేవ చేశారు. రెండుసార్లు సిఎం హోదాలో ఉండి అర్హులైన పట్టణ ప్రజలకు 5వేల ఇండ్లు కట్టిస్తానని మాట ఇచ్చి 1250 ఇండ్లు నిర్మాణం చేసి పది సంవత్సరాలు పూర్తయినా లబ్ధిదారులకు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. 200 మీటర్ల రింగ్ రోడ్డును పూర్తిచేయలేదని, ఇందిరా పార్కు నుండి కోటమైసమ్మ వరకు ఇళ్ళను కూల్చి రోడ్డు వేయలేని దుస్థితి అన్నారు. ఏ ఒక్క వార్డులోనైనా గత ప్రభుత్వంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు పూర్తిచేశారా అని ప్రశ్నించారు. కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన బంగ్లాలు బూతు బంగ్లాలుగా మారాయని, ప్రజలకు అవసరం అందుబాటులో లేకుండా గజ్వేల్ పట్టణ శివారులో రూ.5 కోట్ల



మాట్లాడుతున్న నక్క రాములుగౌడ్

నిధులతో బస్టాండ్ ఏర్పాటుచేయగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. ఏడాది కాలం నుండి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. త్వరలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గానికి నిధులు తెస్తూ సిసి రోడ్లు, మంచినీటి అవసరాల కోసం బోర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యలు తీర్చడానికి నర్సారెడ్డి ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అక్కారం యాదగిరి, మైనార్టీ మండల మాజీ అధ్యక్షుడు అజ్గర్, కాంగ్రెస్ సీనియర్‌నాయకులు మన్నె అరుణ్ కుమార్, శ్రావణ్‌కుమార్, దయ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న సిఐ సైదా

## ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దు : సిఐ

**గజ్వేల్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని, సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ సిఐ సైదా పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో వైద్యులకు, నర్సులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల ఫోన్‌కాల్స్, మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిదని అన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, చెడు అలవాట్లకు బానిస కావద్దన్నారు. మహిళలను, పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినా షీటీమ్ సిబ్బందికి సమాచారం అందించాలని లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఏదైనా సంఘటన జరిగితే మౌనంగా ఉండి భరించవద్దని, ప్రతి సమస్యకు తప్పకుండా పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల, ల్యాబ్ టెక్నీషియన్‌లు రాములు, దొడ్డి రమేష్, గోపాల్, జోసెఫ్, షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డులోగల డిఆర్‌సిసిని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శానిటేషన్ జవాన్లకు, డ్రైవర్లకు, సానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ఇంటింటా చెత్త సేకరణ చేసేటప్పుడు ప్రజల నుండి తడి, పొడి చెత్తను వేరుచేసేలా అవగాహన కల్పించాలని, చెత్త సేకరణ విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. అలాగే డిఆర్‌సిసిలోని మెటీరియల్‌ను వెంటనే రీసైక్లింగ్‌కు పంపించాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం పొడిచెత్త, మిగతావారాలలో తడిచెత్తను సేకరించాలన్నారు.

## ఉన్నత స్థాయిలో నిలిపిన కూచంపల్లి పాఠశాల

### క్రైమ్ డిఎస్‌పి సుభాష్‌చంద్రబోస్

**హవేలీఘనపూర్, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** పుట్టిన ఊరుకు చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదిగిన గ్రామాన్ని ఎప్పుడు మర్చిపోలేనని అటువంటి ఉన్నత స్థాయిలో విద్యార్థులు ఎదగాలని క్రైమ్ డిఎస్పి సుభాష్ చంద్రబోస్ అన్నారు మండల పరిధిలోని కూచంపల్లి గ్రామంలో పీఎం శ్రీ పథకం ద్వారా ఎన్నికైన జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో అన్యువల్ డే పార్టీకి ఆయన ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనేను పుట్టింది ముత్తైకోట గ్రామంలోనైనా నేను చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన కూచంపల్లి పాఠశాల అని అన్నారు. మేము చదువుకునే రోజుల్లో ఇలాంటి అన్యువల్ డే పార్టీలు లేవన్నారు. పదవ తరగతిలో ఫస్ట్ క్లాస్ వచ్చినవారికి మొదట రూ.10000 బహుమతి ఇస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు శాలువాతో సన్మానించి పేమెంట్ను హెచ్ఎం మధుమోహన్ అందజేశారు కుచన్పల్లి పాఠశాలలో చదివిన అధికారులు శివకుమార్ డిప్యూటీ కమిషనర్ కమర్షియల్ సుదర్శన మూర్తి ఏ ఎమ్ ఓ జ్యోతి ప్లానింగ్ కోఆర్డినేటర్ నవీన్ కుమార్ ఏఎస్ఓ కరుణాకర్ జిహెచ్ఎం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ రవికుమార్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ సార్ జిహెచ్ఎం పాఠశాల ఉపాధ్యాయులు శివరాజ్ సందీప్ రెడ్డి వేణు పంతులు శ్రీనివాస్ పాఠశాలలో చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు వివిధ శాఖల సాధించిన వారు గ్రామస్తులు దేవ గౌడ్ మహేందర్ రెడ్డి పంతులు శ్రవణ్ రమేష్ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న క్రైమ్ డిఎస్పి సుభాష్ చంద్రబోస్



ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న యాదవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి

## వైభవంగా శ్రీసీతారామ ఉమామహేశ్వరుల కళ్యాణం

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీసీతారామ ఉమామహేశ్వరాలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం 8 గంటల నుండి ఆలయంలో నిత్యపూజలు నిర్వహించగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, కళ్యాణ్‌కార్ నర్సింగరావు, బొగ్గుల సురేష్, జంగం రమేష్‌గౌడ్, మొనగారి రాజులు పాల్గొని స్వామివారలను దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి రోజున భద్రాచలంలో శ్రీరాముని కళ్యాణం జరిగిన 15 రోజులకు అక్కడినుండి తలంబ్రాలు తీసుకువచ్చి గజ్వేల్‌లో శ్రీసీతారామ ఉమామహేశ్వరుల కళ్యాణం జరిపించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సాయంత్రం 6 గంటలకు స్వామి వారల ఎదుర్కోల్లు నిర్వహించగా రాత్రి 8 గంటలకు వివిధ రకాల పూలతో అలంకరించిన వేదికపై శ్రీసీతారామ ఉమామహేశ్వరుల కళ్యాణం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు రాత్రి 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు భక్తులకు ప్రతిరోజు మధ్యాహ్నం దాతల సహకారంతో అన్న ప్రసాదాన్ని అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్త బృందం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా భాస్కర్‌శర్మ



ఎంపీడీవో భాస్కర్‌శర్మను సన్మానిస్తున్న దృశ్యం

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఎంపీడీవోల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా దుబ్బాక ఎంపీడీవో వేలేటి భాస్కర్‌శర్మ ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మంగళవారం దుబ్బాక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నరేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా లింగంపల్లి మురళి, పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, రవీందర్‌రెడ్డి, వజ్ర శిరీష, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో అమీన్‌పూర్‌లో నవోదయ స్కూల్ : ఎమ్మెల్యే

**అమీన్‌పూర్, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గంలో నవోదయ విద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ గోశాల సమీపంలోగల ప్రభుత్వ సర్వే నంబర్ 993లో విద్యా సంస్థల ఏర్పాటు కోసం స్థానిక అధికారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహగౌడ్, మాజీ జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే నవోదయ విద్యాలయాన్ని అమీన్‌పూర్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ స్థలాల వివరాలను పంపాలని ఇప్పటికే సంబంధించిన అధికారులు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. దీంతోపాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. నవోదయ విద్యాలయం కోసం 20 ఎకరాలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కోసం 20 ఎకరాలు, మినీ స్టేడియం కోసం 5 ఎకరాలు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపనున్నట్లు తెలిపారు. అలాగే మినీ స్టేడియం పనులను సైతం అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వెంకటస్వామి,ఆర్ఐ రఘునాథ్ రెడ్డి, గోపాల్, ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

# అభివృద్ధికి అడ్డుపడడం సరైందికాదు

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఈదుగాని శివులు

**గజ్వేల్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఈదుగాని శివులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెర్క నాగరాజులు విమర్శించారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారం పోయే ముందు హడావుడిగా కాంట్రాక్టర్లకు టెండర్ ఇచ్చి కలెక్టర్ పర్మిషన్ లేకున్నా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో పలువార్డుల్లో మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చిన నిధులతో సిసి రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారని, భూమి పూజ చేసి నాలుగు నెలలు గడుస్తున్నా పనులు ఎందుకు ప్రారంభించలేదని స్థానిక బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సహకారంతో అధికారులతో మాట్లాడి అనుమతి తీసుకొని నరపజా సమస్యలు త్వరగా తీర్చాలనే ఉద్దేశంతో సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. అధికారంలో లేకుండా సిసి రోడ్డు పనులను ప్రారంభించడం ఎంతవరకు సమంజసమన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యక్తిగత విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలని, తొమ్మిది సంవత్సరాల పాలనలో వేల కోట్ల రూపాయలు సంపాదించిన ఘనత బిఆర్ఎస్‌కు దక్కిందన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ బిఫాం ఇవ్వకపోవడంతో స్థానిక కౌన్సిలర్ ఇండిపెండెంట్‌గా పోటీచేసి గెలుపొందారని, అధికార దాహంతో బిఆర్ఎస్‌లో చేరింది మీరు కాదా అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గజ్వేల్ నుంచి కెసిఆర్ ఎమ్మెల్యేగా గెలిచినా పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌తో కెసిఆర్‌ను గత తొమ్మిది సంవత్సరాలు ప్రజలు భరించారని, ప్రస్తుతం కెసిఆర్‌పై ప్రజలు అసంతృప్తితో ఉండడంతో కాంగ్రెస్ పార్టీకి అధికారం అంటగట్టారన్నారు. ప్రజల వద్దకు తిరగడానికి కెసిఆర్ మొహమాట పడుతున్నారని, ఇప్పటికైనా చిల్లర మాటలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని, లేనిపక్షంలో చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

**మర్కుక్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన నీల షాదుల్లా ప్రైవేట్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.33వేల చెక్కును మంగళవారం లబ్ధిదారునికి తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్ అందజేశారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**మర్కుక్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్ అన్నారు. మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన చెనరాజ్ నాగవ్వ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.60వేల చెక్కును మంగళవారం లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశంగౌడ్, మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, మొండి బిక్షపతి, రఘుపతిరెడ్డి, రామచంద్రారెడ్డి, భాస్కర్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## ముగిసిన 'పోషణ పక్వాడ'

**చేర్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** మండలంలోని ముస్త్యాల గ్రామ రైతు వేదికలో పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడీపివో రమాదేవి పాల్గొని మాట్లాడుతూ బిడ్డకు మొదటి వెయ్యి రోజులు ఎలాంటి ఆహారం ఇవ్వాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు.అంగన్‌వాడీ కేంద్రాల నుండి లబ్ధిదారులకు అందుతున్న సరుకులు ఎలా వినియోగించుకోవాలో తల్లులకు అవగాహన కల్పించారు.అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు.కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్,పోషణ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ కనకరాజు, సూపర్వైజర్ పుష్పలత, రేణుక, ఉమాదేవి, నాగమణి, మాధవి, హెల్త్ సూపర్వైజర్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో మూగజీవాలకు, పక్షులకు నీరందించాలి

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** ఏబీవీపి కేవలం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడే సామాన్య విద్యార్థి సంఘం మాత్రమే కాదని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్ ఎస్ఎఫ్‌డి కన్వీనర్ యూనీస్ అన్నారు. మంగళవారం ఏబీవీపి స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డి గ్రి కళాశాలలో సకోర అభ్యాన్ పేరుతో మూగజీవాలు,పక్షులకు దాహం తీర్చేందుకు చెట్లకు మంచినీటితో కూడిన మట్టి పాత్రలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైష్ణవి,ప్రణయ్‌కుమార్, ఆదిత్య, లక్ష్మిపతి, ఫణిందర్, పరశురాం, హరికృష్ణ, అనీష్, ముని, మహిపాల్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

## కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న స్వామి

**కొండపాక, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తున్న విధానాలను వెంటనే విరమించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం రవీంద్రనగర్‌లో సిఐటియు మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. మే 20న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని అయన కోరారు. కార్యక్రమంలో నాయకులు అమ్ముల బాల్‌నర్సయ్య, అరుట్ల నర్సింలు,కొమ్ము నర్సింలు, పల్లె శ్రీనివాస్, కొమ్ము అంజనేయులు, కనకయ్య, రోడ్డ శ్రీనివాస్, గొడుగు నారాయణ, దాసరి రాజు, అంజనేయులు,యాదయ్య, పర్శరాములు, వెంకటయ్య, జాలిగామ లక్ష్మి, నరసవ్వ, రజిత, ప్రమీల, లచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ సమయంలో చేసిన సేవలే గుర్తుంటాయి : ఎంఇవో

**కొండపాక, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** ఉద్యోగ సమయంలో చేసిన సేవలే ఎప్పటికి గుర్తుండి పోతాయని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. మంగళవారం కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ పధానోపాధ్యాయులు ఇందిర ఉద్యోగ విరమణ సమాశంలో అయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయురాలు ఇందిర తన 42 సంవత్సరాల ఉద్యోగ సమయంలో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. తాను చదువు నేర్పిన విద్యార్థుల ప్రయోజకులైతే ఉపాధ్యాయులు ఎంతో సంతోషపడతారని వివరించారు. అంకితభావంతో పని చేసిన ఉపాధ్యాయులను ఎప్పటికి మరిచిపోరన్నారు. ఉద్యోగ విరమణ సమావేశం సమావేశం ఇంచార్జి హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఉపాధ్యాయురాలు ఇందిర కుటుంబ సభ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఇందిర దంపతులను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

## యూజిడి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి



వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న దృశ్యం

సిద్దిపేట పట్టణంలోని 7వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేరుగు మంజుల, కమిషనర్ ఆశ్రిత్‌కుమార్‌లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడి) పనులను మంగళవారం ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని 8వ వార్డులో జరుగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం అదే వార్డులో మంచినీటి శుద్దీకరణ(బాల వికాస వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జంగటి కనుకరాజు,కౌన్సిలర్లు ముత్యాల శ్రీదేవి,బుచ్చిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు,ఏఈ పృథ్వీతో పాటు తదితరులు ఉన్నారు.

## అల్లాదుర్గంలో 81 శాతం ఉత్తీర్ణత

**అల్లాదుర్గం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో 81 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాలనతుకారం, అధ్యాపకులు నరసింహారెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 81 శాతం, మొదటి సంవత్సరంలో 50 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎంపిసీలో వై కీర్తన 938 మార్కులు, అనూష 885 మార్కులు, బైపిసిలో అరుణ 924 మార్కులు, పూజ 903 మార్కులు, సిఈసిలో స్వాతిక మొదటి ర్యాంకు సాధింనట్లు పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో రంశ 412 మార్కులు, పూజిత 410 మార్కులు, బైపిసిలో సౌమ్య 399 మార్కులు, కంచరి సాహితి 388 మార్కులు వివరించారు.

## మున్సిపాలిటీలో పోషణ పక్వాడా

**జహీరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** పోషణ పాక్వాడ ప్రాజెక్టు లెవక్ కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలోని మున్సిపాలిటీలో నిర్వహించారు. కార్యక్రమానికి డిడబ్ల్యుఓ లలితకుమారి, డాక్టర్ హేమలత, కేవికే సాయి ప్రియా, సిడిపిఓ ఎఫ్ఎస్‌సి అంజమ్మ, సూపర్‌వైజర్ తులసి, అనిత కుమారి, విజయలక్ష్మి, నీరజాగ్రిస్, రాధమ్మ, సద్గుణ, బ్లాక్ కో-ఆర్డినేటర్ పవన్ కుమార్, డిఈఓ కిరన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా తల్లులు, గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరిస్తూ పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆరునెలలవరకు పిల్లలకు తల్లిపాలు తాపాలని, ఏడునెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన అను బంధ ఆహారం గురించి వివరించారు. సీమంతాలు, అన్నప్రాసన నిర్వహించారు.

## పెద్దతూప్రాలో ఘనంగా సౌడమ్మ బోనాలు



బోనాలతో వెళ్తున్న మహిళలు

**శంషాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో గత మూడురోజులుగా బోనాల వేడుకలను నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా మల్లన్నకళ్యాణం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మంగళవారం చౌడమ్మకు బోనాలు సమర్పించారు. యాదవసంఘం నాయకులు గత మూడురోజులుగా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. భక్తులు అగ్నిగుండాల కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. మంగళవారం జరిగిన కార్యక్రమానికి మాజీ సర్పంచ్ శంషాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామప్రముఖులు అంకం బాలయ్య, శ్రీశైలం, శంకరయ్య, సుదర్శన్‌గౌడ్, డి.గౌతమ్, అంకం రాములు, కిష్టయ్య, చంద్రయ్య. అంకం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ మేట్‌లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలి

-వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్



ఉపాధిహామీ కార్మికులతో మాట్లాడుతున్న శ్రీనునాయక్

**షాద్‌నగర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అనేక సంవత్సరాలుగా సీనియర్ మేటుగా పనిచేస్తున్న ఉపాధిహామీ కార్మికులను ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా గుర్తించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఫరూఖ్‌నగర్ మండలం కడియాలకుంటగ్రామంలో ఉపాధిహామీ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి వారిసమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ ఎండలో పనిచేస్తున్న ఉపాధి కార్మికులకు 9 వారాలుగా పెండింగ్‌లో ఉన్న కూలీడబ్బులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, కనీస పనిదినాలు 100రోజులనుంచి 200రోజులకు పెంచాలని, కనీసవేతనం రూ.307నుంచి రూ.800లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఎండలో పనిచేస్తున్న కార్మికులకు మంచినీటి సౌకర్యం, మెడికల్ కిట్ అందుబాటులోకి తేవాలని కోరారు. ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేశామని, వెంటనే అధికారులు చర్యలు తీసుకొని కూలీలకు వారంవారం కూలీడబ్బులు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని, లేనియెడల ఉపాధిహామీ కార్మికులతో ఎంపిడివో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు, ఉపాధి కార్మికులు శంకర్, దీప్లానాయక్, లింగంనాయక్, సంతోష్‌నాయక్, ముత్యాలు, గౌరీశంకర్, వెంకీలు పాల్గొన్నారు.

## స్రివిల్స్ ర్యాంకు సాధించిన షాద్‌నగర్ యువతి

-యుపిఎస్సిలో 739వ ర్యాంకు



ఇంద్రార్జితను పూలమాలతో సన్మానించిన తల్లిదండ్రులు రఘు, మమత

**షాద్‌నగర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
యుపిఎస్సి (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్)లో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణానికి చెందిన ఓ విద్యార్థిని తనకష్టానికి తగినప్రతిఫలం సాధించింది. షాద్‌నగర్ పట్టణం లోని టీచర్స్ కాలనీకి చెందిన రాఘవేందర్‌రావు అలియాస్ మంజుశ్రీ రఘు చిన్నకూతురు ఇంద్రార్జిత కొంతకాలంగా సివిల్స్ ప్రిపేర్ అవుతుంది. తాజాగా విడుదలైన యుపిఎస్సి ఫలితాల్లో 739వ ర్యాంకు సాధించడం విశేషం. పట్టుదలతో చదివి ర్యాంకు సాధించడం పట్ల షాద్‌నగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఆల్ ఇండియాలో షాద్‌నగర్‌కు చెందిన విద్యార్థిని మెరుగైన ఫలితం సాధించడం విశేషమని పలువురు అభినందిస్తున్నారు. తన తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు, తనకు విద్యను నేర్పిన ప్రతి గురువుకు రుణపడి ఉంటానని ఇంద్రార్జిత కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంద్రారెడ్డి ఆశయసాధనకు అందరూ కృషిచేయాలి

-టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి

**శంషాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
దివంగతనేత ఇంద్రారెడ్డి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కుమారుడు టిఆర్ఎస్‌పార్టీ రాజేంద్రనగర్‌నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ హోం మంత్రి ఇంద్రారెడ్డి 25వవర్ధంతి సందర్భంగా పాలమాకుల గ్రామ టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కడావత్ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలోవర్ధంతి ఏర్పాట్లను పెద్ద ఎత్తున చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ ఇంద్రారెడ్డి తెలంగాణరాష్ట్రంలో రాజకీయచైతన్యం తీసుకు రావడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఇంద్రన్న అడుగులో అడుగేసిన అనేకమంది కార్యకర్తలు నేడు పెద్దనాయకులుగా తయారయ్యారని పేర్కొన్నారు. ప్రజలకు మౌలికవసతులు అందించడంతో పాటు నాయకులుగా తీర్చిదిద్దడా నికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఏనుగు మురళీధర్‌రెడ్డి, దిద్యాల జయమ్మ శ్రీనివాస్, టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు ఇంద్రారెడ్డి అభిమానులు గుర్రంపల్లి శ్రీనివాస్‌యాదవ్, సింగిల్ విండో చైర్మన్ శ్రవణ్ కుమార్‌గౌడ్, గుడాల కృష్ణగౌడ్, ఉమ్లానాయక్, చక్రధర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, మంచర్ల మోహన్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, గూడెపు అశోక్, రోల్ల రమేష్‌గౌడ్, రోల్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రారెడ్డికి నివాళులర్పిస్తున్న కార్తీక్‌రెడ్డి, తదితరులు

## అక్రమతవ్వకాలు జరిపిన వ్యక్తిపై పిఎస్‌లో ఫిర్యాదు

**పెద్దేముల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
అక్రమంగా తవ్వకాలు జరిపిన వ్యక్తిపై బాధిత వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెద్దేముల్ మండలం తింసాన్‌పల్లిగ్రామ శివారులోని సర్వేనెంబర్ 14లో ఎకరము 1-20 గుంటల భూమిని రుద్రారం గ్రామానికి చెందిన పి.లక్ష్మారెడ్డి, గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన బిచ్చిరెడ్డి సుమారు పది సంవత్సరాలక్రితం కొనుగోలుచేశారు. ఆభూమిలో పెద్దేముల్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా తవ్వకాలు చేపట్టారు. అక్రమంగా తవ్వకాలు జరిపిన వ్యక్తిపై లక్ష్మారెడ్డి కుమారుడు మహిపాల్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

# తట్టెపల్లిలో మురుగు కాల్వల దుర్వాసన..!

-కాలువలలో నిలిచిన మురుగునీరు, ఈగలు, దోమల స్వైరవిహారం
-రోగాలబారిన పడుతున్న కాలనీవాసులు, -పట్టించుకోని సంబంధిత అధికారులు



ఎస్‌సి కాలనీలో నిలిచిన మురుగు నీరు

**పెద్దేముల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండలం తట్టెపల్లి ఎస్‌సి కాలనీలో కాలువలలో మురుగునీరు నిలవడంతో కంపు కొడుతోంది. మురుగునీరు నిలవడంతో దోమలు,ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో కాలనీ వాసులు రోగాలబారిన పడుతున్నారు. తట్టెపల్లి ఎస్‌సికాలనీలో మురుగునీరు పోయేందుకు అండర్ డ్రైనేజ్‌ను సిస్టమ్‌ను ఏర్పాటుచేసినా,మురుగునీరు ముందుకు పోయేందుకు వీలులేకుండా ఉండటంతో అక్కడున్న గుంతలో మురుగు నీరు నిలిచి రోత పుట్టిస్తోంది, అంతేగాకుండా వర్షకాలంలో మురుగునీరంతా ఇళ్లలోకి వస్తుందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారులకు, పంచాయతీ కార్యదర్శికి విన్నవించినా పట్టించుకోవడంలేదని కాలనీకి చెందిన అడ్కిచెర్ల శ్రీను, కోహీర్ రవి, కోహీర్ చంద్రన్న, ఎర్రవల్లి బిచ్చప్పలు ఆరోపిస్తున్నారు. మురుగు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లడంతో తాము ఎవరికి చెప్పుకోవాలో ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దోమలు,ఈగలమోతతో చిన్నపిల్లలు చాలాఅవస్థలు పడుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, లేనిచో మండల కార్యాలయం ముందు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## ఉపాధిపనులను పరిశీలించిన ఎన్ఎల్ఎం బృందం



ఉపాధికూలీలతో మాట్లాడుతున్న ఎన్ఎల్ఎం బృందం

**పెద్దేముల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
ఉపాధిహామీ ద్వారా చేపట్టిన పనులను ఎన్ఎల్ఎం (నేషనల్ లెవల్ మానిటరింగ్ టీమ్) బృందసభ్యులు పరిశీలించారు. మంగళవారం పెద్దేముల్ మండలం తట్టెపల్లిలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్ఎల్ఎం టీం సభ్యులు కొద్దిసేపు ఉపాధికూలీలతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. అయితే గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామసభకు మెజార్టీప్రజలు హాజరు కాకపోవడంతో పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మెజార్టీ ప్రజలు లేకుండా గ్రామసభను ఎలా ఏర్పాటుచేశావని ఆందోళన వ్యక్తంచేశారు. అనంతరం కూలీలు చేపట్టిన పనులను వారు పరిశీలించారు. పనులు చేపట్టిన స్థలాలలో వివరాలపట్టికను ఏర్పాటుచేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆధార్‌కార్డులలో ఉన్న పేర్లు జాబ్ కార్డులలో తప్పుగా పడటంతో వాటిని సరిచేసేవిధంగా చర్యలుతీసుకోవాలని సూచించారు. పనులలో నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి వివేక్‌రాజ్, బిడిఓ డా.ఆశీస్ శ్రీవత్సవ్, ఏపిడి సరళకుమారి, జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ సతీష్‌రెడ్డి, డిఆర్‌పి వెంకట్‌రాంరెడ్డి, శ్రీధర్, ఏపిఓలు నర్సిములు, శంకర్, సుధాకర్, ఈసీలు క్రిష్ణ, శ్రావన్, ఇలియాస్, సైదులు, టీఏలు విజయ్, శ్రావన్, మల్లేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## మేడే పోస్టర్ ఆవిష్కరణ..

**షాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మేడే స్ఫూర్తితో కార్మికులు హక్కుల కోసం పోరాడాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మంగళవారం సిఐటియు షాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఎనిమిది గంటల పని అమలుకోసం పోరాడిన అమరవీరులను స్పందించుకుంటూ కార్మికుల హక్కులకు నాందిపలికిన మేడేను జయప్రదం చేయాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని వాటి రద్దుకోసం కార్మికులు ఐక్య ఉద్యమాలు నడపాలని అన్నారు. కనీసవేతనం నెలకు రూ.26000 ఇతరసదుపాయాలు కల్పించాలని 8గంటల పనిని కొనసాగింపుకోసం ఉద్యమాలుచేయాలని షాబాద్ మండల కేంద్రంలోని కార్మికులకు పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తుందని, 8గంటల పనివిధానం పోయి 12 గంటల పని విధానం అమలు చేస్తున్నారని ఇది నాలుగు లేబర్ కోడ్స్ ఫలితం అని అన్నారు. బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్ల మేలుకోసం కార్మికుల పొట్టగొడుతూ శ్రమదోపిడీకి పాల్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు షాబాద్ మండల ఉపాధ్యక్షులు నరసింహ, గ్రామపంచాయతీ యూనియన్ షాబాద్ మండలకార్యదర్శి అర్జున్ ఉపాధ్యక్షులు రవి, సాయిలు, నరసింహులు, రత్నమ్మ యాదమ్మ, లక్ష్మి, రమాదేవి బాబయ్య నర్సింలు పగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## పండగలు ప్రశాంతంగా జరపడం అభినందనీయం

-సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్



నందిగామలో దాతలను సన్మానించిన గ్రామ నాయకులు

**నందిగామ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
నందిగామ మండలకేంద్రంలో శ్రీసీతారాములకళ్యాణం, హనుమాన్ జయంతి వేడుకలను ప్రశాంతంగా జరుపుకొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని నందిగామ సర్కిల్‌ఇన్స్పెక్టర్ ప్రసాద్ అభినందించారు.మంగళవారం నందిగామ మండలకేంద్రంలో ఉన్న శివరామాంజనేయస్వామి దేవాలయంలో సీతారామ కళ్యాణం, హనుమాన్ జయంతి వేడుకలకు సహకరించిన దాతలను గ్రామ యువకులు సన్మానించారు. ఈసందర్భంగా నందిగామ సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సదర్ శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపిటిసికొమ్ము కృష్ణ, ఎదిరే శ్రీకాంత్‌గౌడ్, ఎర్ర శ్రీను, భరత్‌లతోపాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్‌లను సన్మానించారు. ఈసందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ యువత పైనే దేశ భవితవ్యం ఆధారపడి ఉందన్నారు. ప్రశాంత వాతావరణంలో శాంతి సామరస్యంతో సోదరభావంతో పండుగలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. కార్యక్రమంలో చించోటి కృష్ణగౌడ్, వెంకటేష్‌గౌడ్, అగ్గి ప్రవీణ్‌గౌడ్, దినేష్‌గౌడ్, ఎర్రగారి రమేష్, మురళి, పూర్ణం శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, బుర్రి సురేందర్‌రెడ్డి, ఏకుల బాబులు ఉన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపిపి తదితరులు

**కొడంగల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని అన్నారం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంచేపట్టి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా మంగళవారం గ్రామస్థులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, మాజీ ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్‌లు హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఆలయంలో ఆంజనేయస్వామికి చందనం, అభిషేకం తదితరపూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు మహేశ్వర్‌రెడ్డి, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారునితో మాట్లాడుతున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

**జిల్లేడు చౌదరిగూడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్లను ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు గ్రామంలోని లబ్ధిదారులను కలిసినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల అభ్యర్థనల మేరకు ఇందిరమ్మ ఇళ్లను పునఃపరిశీలించి లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు చేసిన అభ్యర్థనలు మాత్రమే పరిశీలించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీలోపు ఇందిరమ్మ ఇళ్లవివరాలు అందజేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు ఉన్నారు.

## కార్మిక మహాసభలు విజయవంతం కావాలి

-ఎమ్మెల్సీ నెలికంటి సత్యం పిలుపు

**శంషాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
కార్మికవర్గం తమ న్యాయమైన కోరికల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని భవననిర్మాణ కార్మికసంఘం మహాసభ దానికి నాంది కావాలని భవననిర్మాణ కార్మికసంఘం మహాసభలో ఎమ్మెల్సీ నెలికంటి సత్యం కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం శంషాబాద్‌లో జరుగుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రెండవరోజు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్టీతో ప్రజల మీద భారాలు మోపుతూ సంపన్నవర్గాలకు దోచిపెడుతున్న పరిస్థితి కనబడుతున్నదని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎడాపెడా ధరలు పెంచడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. భవన నిర్మాణ కార్మికులు రోజుకు 10, 12 గంటలు పనిచేస్తూ అందమైన మేడలను నిర్మిస్తున్నా వీరికి ఉండడానికి ఇల్లు కూడా ఉండదని, ఈకార్మికులకు ప్రభుత్వం పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ సభలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ పల్లా దేవేందర్‌రెడ్డి గన్నార రమేష్ ప్రవీణ్‌కుమార్‌గౌడ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షుడు కె.రామస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు దత్తునాయక్, కె.చందుయాదవ్, ఎస్.మల్లేష్, వడ్ల సత్యనారాయణ, హరిసింగ్‌నాయక్, దాసరి ప్రసాద్, కె.నరసింహారెడ్డి నర్రగిరి అన్నపు ప్రభులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నెలికంటి సత్యం

## సరితా టీచర్ సేవలు మరువలేనివి

-ఎఎంసి వైస్‌చైర్మెన్ ఎస్.నారాయణ్‌రెడ్డి



సరితా టీచర్ దంపతులను సన్మానిస్తున్న ఏఎంసి వైస్‌చైర్మెన్

**పెద్దేముల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
విద్యాభివృద్ధికి సరితా టీచర్ చేసిన సేవలు మరువలేనివని కోటపల్లి మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ ఎస్.నారాయణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలో నిర్వహించిన సరితాటీచర్ పదవీవిరమణ కార్యక్రమానికి ఆయన హాజరై దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయణ్‌రెడ్డి మాట్లాడుతూ గత 10సంవత్సరాలుగా పెద్దేముల్ మండలం మంబాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్‌లో సరితా టీచర్ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరుప్రతిష్ఠలు సంపాదించారని అన్నారు. విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్ళేందుకు ఆమె ఎంతో కృషిచేసారని గుర్తుచేశారు. సరితా టీచర్‌ను ఆదర్శంగా తీసుకొని తోటి ఉపాధ్యాయులుకూడా ఆమె మార్గములో పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి.ప్రకాశం, గ్రామకమిటి అధ్యక్షుడు యండి మైపూస్, యువనాయకులు హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవ జన్మ అద్భుతమైనది

-డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు



వెంకన్నబాబును సన్మానిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
అన్నిజన్మలలో మానవజన్మ అత్యుత్తమమైనదని, దీనిని సార్థకం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని సామాజికవేత్త కొమ్ము వెంకన్నబాబు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని చటాన్‌పల్లి, రామ్‌నగర్ కాలనీలోని అంగన్‌వాడీకేంద్రంలో కీర్తిశేషులు అడిషనల్ ఎస్పీ పద్మాకర్‌రావు జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయనపాల్గొని ప్రసంగిస్తూ మనిషిగా జన్మించాక ఎంత కాలం బతుకుతామనికాదు సమాజానికి ఎంతసేవ చేశామన్నదే ముఖ్యం అని పేర్కొన్నారు. మానవజీవిత విలువలపై పాఠంచెప్పిన ఆయన, పద్మాకర్‌రావు సేవలను స్మరించుకున్నారు. అనంతరం పిల్లలకు ఉచితంగా పలకలు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాధాపద్మాకర్‌రావు, అర్జున్‌రావు, సూపర్‌వైజర్ వెంకటమ్మ, టీచర్లు పద్మ, జయమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు విక్రమ్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రులే ప్రత్యక్షదైవాలు

-విద్యాధికారి అబ్దుల్‌రహమాన్



తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

**నవాబుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
తల్లిదండ్రులు పిల్లలకు ప్రత్యక్షదైవాలని మండలవిద్యాధికారి అబ్దుల్ రహమాన్ అన్నారు. మండలపరిధిలోని పులుమామిడి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల సూచనలనుపాటించాలని అన్నారు. వారిని గౌరవించాలని హితవుపలికారు. నిస్వార్థంగా పిల్లలకు సేవలందించేవారే తల్లిదండ్రులని వారికిసాటి ఎవరురారని అన్నారు. గురువులను తల్లిదండ్రులను గౌరవించిన విద్యార్థులు ఉన్నతశిఖరాలను అధిరోహిస్తారని ఆయన కొనియాడారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య మాట్లాడుతూ మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అతిథిదేవోభవ అంటూ సంబోధించిన విధంగా విదార్థులు వ్యవహరించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లేశం, ఉపాధ్యాయులు గోపాల్, విజయ, సుజాత, కల్పన, పూలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మాధురి సేవలు మరువలేనివి

-బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్



మాధురి టీచర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**తాండూరు టౌన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
ప్రధానోపాధ్యాయులు మాధురి సేవలు మరువలేనివని బిసి కమిషన్ రాష్ట్ర మాజీసభ్యులు నూలి శుభప్రద్‌పటేల్ అన్నారు. సోమవారం తాండూరు పట్టణంలో ఆమె పదవీవిరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన శుభప్రద్‌పటేల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజాన్నిమార్చడంలో ప్రధానభూమికను పోషిస్తున్నారని కొనియాడారు. మాధురి టీచర్ తాండూరు నియోజకవర్గంలోని వివిధపాఠశాలల్లో సమర్థవంతంగా విధులునిర్వహించారని గుర్తుచేశారు. విద్యార్థులను ఉన్నతస్థానాలకు తీసుకెళ్ళేందుకు ఆమెచేసిన కృషి మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపం చెందిన ఓ వృద్ధుడు బలన్మరణం

**మొయినాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
కన్నకొడుకు మాటలకు మనస్తాపంచెందిన ఓతండ్రి పురుగుల మందు త్రాగి ఆత్మహత్యచేసుకున్న సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులుతెలిపిన వివరాలప్రకారం, శ్రీరాం నగర్ గ్రామానికి చెందిన దోడ్డి శ్రీశైలం (37), వృత్తి వ్యాపారం, తన తండ్రి అయిన దోడ్డి సుదర్శన్, తండ్రి బాలయ్య, (66) వృత్తి రైతు, చనిపోయాడు అని ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని, తెలిపిన వివరాలు, ఏప్రిల్ 17న మల్లన్నజాతర సందర్భంగా గంగతెప్ప తీసుకురావడానికి వెళ్లినప్పుడు తాగినమత్తులో కారును పాడుచేశాడని ఫిర్యాదుదారుడు తండ్రినిమందలించగా అతనితండ్రి మనస్తాపంచెంది, ఆరాత్రి బోర్ మోటర్‌వేయడానికి పొలంవద్దకువెళ్లి తాగిన మైకంలో పురుగులమందు తాగగా, తనతండ్రిని ఆసుపత్రికి తరలించారు. తరువాత మెరుగైన చికిత్సకోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఏప్రిల్ 22న చికిత్స పొందుతూ మరణించాడని తెలిపారు, పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలదే పై చెయ్యి

**కొడంగల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో అమ్మాయిలు అధిక శాతం ఫలితాలు సాధించారు. కొడంగల్‌లోని కస్తూర్బా జూనియర్ కళాశాలలోని విద్యార్థినులు మొత్తం 67 మందిలో17మంది విద్యార్థినులు 900లకుపైగా మార్కులు సాధించడం విశేషం. కస్తూర్బా బాలికల కళాశాల ఇంటర్ ద్వితీయసంవత్సరం బైపిసిలో పి. శిరీష 959మార్కులతో ప్రథమస్థానం పొందింది. నవనీత936మార్కులతో ద్వితీయస్థానంపొందింది. ఎంపిసిలో బండారి సునీత929మార్కులతోప్రథమ స్థానం, శ్రావణికి 927మారు కులతో ద్వితీయస్థానం లభించింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసిలో జి.శిరీషా 417మార్కులు, రంజిత 410మార్కులు సాధించారు.మొదటిసంవత్సరంఎంపిసిలో ఆనంద 440, అశ్విని439మార్కులు సాధించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో శివనర్సింహ 851, పల్లవి 767మార్కులు సాధించారు. బైపిసిలో కె.అశ్వనీ 959, సఫియా అంజుమ్ 936మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో ఎం. అఖిల 441 మార్కులు, బి.అఖిల 432మార్కులు సాధించారు. బైపిసిలో శృతి 403మార్కులు, ఐశ్వర్య 402మార్కులు సాధించారు.ఎస్టీ గురుకుల కళాశాలలో ద్వితీయసంవత్సరం ఎంపిసిలో అరవింద్‌కు 966మార్కులు, ప్రభాస్ 910మార్కులు సాధించగా బైపిసిలో యువరాజ్‌సింగ్‌కు 952 మార్కులు, కృష్ణానాయక్ 908మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో నిఖిల్‌తేజ444,బైపిసిలో శరణ్‌తేజ్363మార్కులు పొందారు. మహాత్మా జ్యోతిబాపూలే గురుకులకళాశాలలో ఇంటర్ ద్వితీయసంవత్సరం బైపిసిలో డి. కార్తిక్ 966మార్కులు,ఎంపిసిలో అనిల్991 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసిలో శ్రీనాధ్‌కు 414మార్కులు, ఎంపిసిలో సుగేందర్‌కు 464మార్కులు సాధించారు.